క్లుప్తంగా

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



పనులు ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ స్వరూపరాణి

చేర్యాల(సిద్దిపేట): పట్టణ పరిధిలోని 3వ వార్డులో నూతనంగా నిర్మిస్తున్న సీసీరోడ్డు పనులను ఆదివారం మున్సిపల్ చైర్‌పర్సన్ అంకుగారి స్వరూపరాణి ప్రారంభించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు ముస్త్యాల బాల్‌నర్సయ్య, మున్సిపల్ వైస్‌చైర్మన్ నిమ్మ రాజీవ్‌రెడ్డి, కౌన్సిలర్లు మంగోలు చంటి, ఆడెపు నరేందర్, సతీష్‌గౌడ్, మార్కెట్ వైస్ చైర్మన్ వెంకట్‌రెడ్డి, నాయకులు కొండయ్య, మాదిగ కుల సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

'దళితబంధు' అందించాలి

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): ఎస్సీ ఉపకులాలకు వెంటనే దళిత బంధు అందించాలని ఉమ్మడి జిల్లా ఎస్సీ ఉపకులాల హక్కుల పోరాట సమితి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పిన్నింటి దాసు చిందు, బుడాల సత్యరాజ్ మాలజంగం అన్నారు. ఆదివారం జిల్లా కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. దళితులలో అత్యంత వెనుకబడిన ఎస్సీ ఉపకులాల ప్రజలకు ఎక్కడా దళితబంధు అందలేదన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు చిందు, శివలింగం మాలజంగం, ఈశ్వరయ్య, తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న దీక్షలు



దీక్షలో దివ్యాంగులు

చేర్యాల(సిద్దిపేట): చేర్యాల రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలంటూ పాత బస్టాండ్, అంబేద్కర్ విగ్రహం వద్ద చేపట్టిన దీక్షలు కొనసాగుతున్నాయి. పాత బస్టాండ్ వద్ద చేపట్టిన దీక్షలు 28వ రోజుకు చేరుకోగా దివ్యాంగులు దీక్షలో కూర్చున్నారు. అంబేద్కర్ విగ్రహం వద్ద చేపట్టిన దీక్షలో ఏఐఎఫ్‌బీ నాయకులు కూర్చున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి చేర్యాలను రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలని డిమాండ్ చేశారు.

బంద్‌కు సహకరించండి




వినతిపత్రం అందిస్తున్న జేఏసీ నాయకులు

చేర్యాల(సిద్దిపేట): చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధన కోసం జేఏసీ ఆధ్వర్యంలో ఈనెల 11వ తేదీన చేపట్టే నాలుగు మండలాల బంద్‌కు సహకరించాలని జేఏసీ నాయకులు ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రధాన కార్యదర్శి బద్దిపడగ నర్సింహారెడ్డి, కోశాధికారి జిన్నారపు రమేష్ కోరారు. ఆదివారం పట్టణ పరిధిలోని వ్యాపార సంస్థల నిర్వాహకులకు వినతిపత్రం అ ందజేశారు. కార్యక్రమంలో జేఏసీ ప్రతినిధులు ఆగం రెడ్డి, అంజయ్యగౌడ్, ప్రశాంత్, రాము, నారాయణరెడ్డి, సుదర్శన్, మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

నేడు మల్లన్నసాగర్‌లోకి చేప పిల్లలు

తొగుట(దుబ్బాక): మల్లన్నసాగర్ రిజర్వాయర్‌లో సోమవారం చేప పిల్లలు వదిలే కార్యక్రమానికి ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే రఘునందన్‌రావు హాజరై రిజర్వాయర్‌లోకి 27 లక్షల చేప పిల్లలను వదలనున్నారు. మండలంలోని ప్రజాప్రతినిధులు, నాయకులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీఆర్‌ఎస్, బీజేపీ మండల అధ్యక్షులు రాంరెడ్డి, చంద్రం వేర్వేరు ప్రకటనలో కోరారు.

అక్కన్నపేటలో చెక్‌పోస్టు



వాహనాలను తనిఖీ చేస్తున్న ఎస్సై వివేక్

అక్కన్నపేట(హుస్నాబాద్): మండల కేంద్రంలోని భారత్ పెట్రోల్ బంక్ వద్ద ఆదివారం పోలీసులు చెక్‌పోస్టును ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఎస్సై తాండ్ర వివేక్ మాట్లాడుతూ.. రానున్న అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఎలాంటి అక్రమాలు చోటు చేసుకోకుండా నిత్యం వాహనాల తనిఖీ ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో కానిస్టేబుల్ కృష్ణనాయక్, హోంగార్డు మూడావత్ శ్రీనివాస్, సిబ్బంది ఉన్నారు.

కేసీఆర్ పాలన స్వర్ణయుగం

ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, ఎమ్మెల్సీ యాదవరెడ్డి



తున్కిమక్తలో ప్రొసీడింగ్ పత్రాలు అందజేస్తున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి, ఎమ్మెల్సీ యాదవరెడ్డి

వర్గల్(గజ్వేల్): రాష్ట్రంలో సీఎం కేసీఆర్ పాలన స్వర్ణయుగాన్ని తలపిస్తుందని రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డితో కలిసి వర్గల్ మండలం తున్కిమక్త, మైలారం, జబ్బాపూర్, నెంటూరులో పర్యటించారు. జీపీ భవనాలకు ప్రారంభోత్సవం, మహిళాభవన్‌కు శంకుస్థాపన, బతుకమ్మ చీరలు, క్రీడా సామగ్రి, గృహలక్ష్మి లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాలు అందజేశారు. ఈసందర్భంగా ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ.. పేదల ఆత్మగౌరవం కోసం గృహలక్ష్మి పథకం ద్వారా ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం రూ. 3 లక్షలు అందజేస్తుందన్నారు. దళిత బంధు, బీసీ బంధు, మైనార్టీ బంధు, రైతుబంధు, రైతు బీమా, ఉచిత విద్యుత్, కేసీఆర్ కిట్టు తదితర పథకాలు పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని తెలిపారు. ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ అమలుచేస్తున్న పథకాలు దేశానికే దిక్సూచిగా నిలుస్తున్నాయన్నారు. సీఎం కేసీఆర్‌ను ప్రజలు మరువొద్దని, భారీ మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ లతా రమేష్ గౌడ్, జెడ్పీటీసీ బాలు యాదవ్, మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, మాజీ అధ్యక్షుడు నాగరాజు, పీఏసీఎస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీ బాల్‌రెడ్డి, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు సంతోష వెంకటేశ్, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ధ్యేయం

మర్కూక్(గజ్వేల్): గ్రామాల అభివృద్ధే సీఎం కేసీఆర్ ధ్యేయమని ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డి, ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని గంగాపూర్-యూసుఫ్‌ఖాన్‌పల్లిలో హై మాస్ట్ లైట్లను ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు ప్రసాద్, భాస్కర్, భాగ్య భిక్షపతి, ఎంపీటీసీ ధనలక్ష్మి కృష్ణ, బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు శ్రీనివాస్ యాదవ్, వంటిమామిడి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ప్రవీణ్‌చారి, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యం



బీసీ కమ్యూనిటీ భవనానికి శంకుస్థాపన చేస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్

గజ్వేల్: అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందని గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. ఆదివారం గజ్వేల్ మండలం అనంతరావుపల్లిలో రూ. 20 లక్షలతో నిర్మించనున్న బీసీ కమ్యూనిటీ భవనానికి శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ ప్రాతినిధ్యం కారణంగా గజ్వేల్ నియోజకవర్గం అన్నిరంగాల్లో అగ్రగామిగా నిలిచిందని చెప్పారు. అన్ని గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు. కమ్యూనిటీ భవనాల నిర్మాణంతో మంచి సౌకర్యం ఏర్పడుతుందన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ గజ్వేల్ మండల శాఖ అధ్యక్షుడు బెండ మధు, సర్పంచ్ దాసరి మహేందర్, నాయకులు రమేశ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

పథకాల అమలులో ఆదర్శం



మాట్లాడుతున్న ఎంపీపీ మాలోతు లక్ష్మి

అక్కన్నపేట(హుస్నాబాద్): నిరుపేదల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ ఎన్నో పథకాలు అమలు చేస్తున్నారని ఎంపీపీ మాలోతు లక్ష్మి అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో ఆదివారం 356 మంది లబ్ధిదారులకు గృహలక్ష్మి కింద మంజూరైన ప్రొసీడింగ్‌లను అందజేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గృహలక్ష్మి ద్వారా నిరుపేదలు ఇళ్లు నిర్మించుకునేలా ప్రభుత్వం గృహలక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. అర్హులైన వారందరికీ వర్తింపజేస్తామని.. ఇది నిరంతర ప్రకియ అని అన్నారు. కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మరని, రానున్న ఎన్నికల్లో ఆపార్టీ అభ్యర్థుల డిపాజిట్లను గల్లంతు చేస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఎడబోయిన రజని, ఎంపీడీఓ కొప్పుల సత్యపాల్‌రెడ్డి, కట్కూర్ గ్రామ సింగిల్ విండో చైర్మన్ పంజా రాజయ్య, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు పెసరు సాంబరాజు, చౌటపల్లి సర్పంచ్ గద్దల రమేష్, మాజీ జెడ్పీటీసీ సభ్యులు మాలోతు భీలునాయక్, మాజీ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అశోక్‌బాబు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌కు పలువురు రాజీనామా

కోహెడ(హుస్నాబాద్): బీఆర్‌ఎస్ పార్టీకి మండలంలోని పలు గ్రామాల ప్రజాప్రతినిధులు రాజీనామా చేశారు. ఆదివారం వేంకటేశ్వర గార్డెన్‌లో రెడ్డి ఆత్మగౌరవ మండల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు రెడ్డి ప్రతినిధులు మాట్లాడుతూ.. మార్కెట్ కమిటీ చైర్మన్ జనరల్ మహిళలకు కేటాయించాల్సి ఉండగా బీసీ మహిళలకు కేటాయించడంపై ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ వైఖరికి నిరసనగా రాజీనామా చేస్తున్నట్లు చెప్పారు. రెడ్డి సామాజికవర్గానికి బీఆర్‌ఎస్‌లో సముచిత స్థానం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వైస్ ఎంపీపీ తడకల రాజిరెడ్డి, వింజపల్లి, గుండారెడ్డిపల్లి, చెంచల్‌చెర్వుపల్లికి చెందిన సర్పంచ్‌లు బద్దం తిరుపతిరెడ్డి, ఒరుగంటి అశోక్‌రెడ్డి, బీంరెడ్డి సత్యవతి, పరివేద ఉప సర్పంచ్ వీరారెడ్డి, బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పెరుగు నరేందర్‌రెడ్డితో పాటు తీగలకుంటపల్లి, గోట్లమిట్ట, విజయనగర కాలనీ, నకిరె కొమ్ముల, సముద్రాల, రాంచంద్రాపూర్ గ్రామాల బీఆర్‌ఎస్ అధ్యక్షులు రవిందర్‌రెడ్డి, గణేశ్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డి, తిరుపతి రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రాజిరెడ్డి కోహెడ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు దొంగల తిరుపతిరెడ్డి, చిగురు వెంకటరెడ్డి, చింతలపల్లి తిరుపతిరెడ్డిలు రాజీనామాలు చేస్తున్నట్లు ప్రకటించారు.

యువత క్రీడల్లో సత్తా చాటాలి

గజ్వేల్‌రూరల్: యువత క్రీడల్లో రాణించి సత్తా చాటాలని గజ్వేల్ మండల బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు బెండ మధు పేర్కొన్నారు. ఆదివారం మండల పరిధిలోని సింగాటంలో ప్రభుత్వం నుంచి వచ్చిన స్పోర్ట్స్ కిట్‌లను క్రీడాకారులకు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడలతో మానసికోల్లాసంతో పాటు శారీరక ధారుఢ్యం పెరుగుతుందన్నారు. యువత తమలోని ప్రతిభను చాటుతూ క్రీడల్లో రాణించాలని, ఉన్నత స్థానంలో నిలిచినప్పుడే సమాజంలో గుర్తింపు లభిస్తుందన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నరేష్‌చారి, బీఆర్‌ఎస్ నాయకులు మధుసూదన్‌రెడ్డి, బుచ్చిరెడ్డి, బాల్‌రాజ్‌గౌడ్, దయాకర్‌రెడ్డి, స్వామి, నరేష్‌గౌడ్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సన్మానం



ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

గజ్వేల్‌రూరల్: గజ్వేల్‌కు వచ్చిన ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డిని బయ్యారం సర్పంచ్ మద్దూరి శ్రీనివాస్‌రెడ్డి సన్మానించారు. దూల్మిట్ట సర్పంచ్ దుబ్బు దీపిక వేణుగోపాల్ రెడ్డిని కలిసేందుకు ఎమ్మెల్సీ ఆదివారం గజ్వేల్‌కు వచ్చారు. విషయం తెలుసుకున్న జెడ్పీటీసీ మల్లేశం, బయ్యారం సర్పంచ్ మద్దూరి శ్రీనివాస్‌రెడ్డి ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ యూత్ అధ్యక్షుడు కొలిచెలిమి కుమార్, బీఆర్‌ఎస్వీ మండల అధ్యక్షుడు పంగ మోహన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌ఈడీ బల్బుల పంపిణీ



ఎల్‌ఈడీ బల్బులు పంపిణీ చేస్తున్న నాయకులు

చిన్నకోడూరు(సిద్దిపేట): మండల పరిధిలోని రామునిపట్లలో ఆదివారం ఎల్‌ఈడీ బల్బులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా సర్పంచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. మంత్రి హరీశ్‌రావు సహకారంతో ప్రతి ఇంటికి మూడు ఎల్‌ఈడీ బల్బులు అందజేస్తున్నట్లు చెప్పారు. విద్యుత్ వినియోగం ఆదా చేయడానికి ఎల్‌ఈడీ బల్బులు దోహదపడుతాయన్నారు. అలాగే ఉపాధి హామీ కూలీలకు స్టీల్ వాటర్ బాటిల్, టిఫిన్ బాక్స్‌లను అందజేశారు.

విద్యార్థులు ఉన్నత చదువులు చదవాలి



మాట్లాడుతున్న వేణుగోపాల్‌రెడ్డి

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): ఉద్యోగం చేస్తూ ఉన్నత చదువులు చదువుకోవాలని సిద్దిపేట మార్కెట్ కమిటీ చైర్మన్ విజిత వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో ఎంఎస్‌ఎన్ ల్యాబ్ సౌజన్యంతో మంత్రి హరీశ్‌రావు సహకారంతో జాబ్ మేళాను నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆమె హాజరై మాట్లాడారు. సిద్దిపేట నియోజకవర్గాన్ని మంత్రి హరీశ్‌రావు రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలుపుతున్నారన్నారు. ఇప్పటికే ఐటీ టవర్ ద్వారా 700 మందికి ఉపాధి కల్పించినట్లు తెలిపారు. జాబ్ మేళాకు 200పైగా అభ్యర్థులు హాజరు కాగా 38 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు కొండం సంపత్‌రెడ్డి, సీనియర్ నాయకులు సత్యనారాయణరెడ్డి, బీఆర్‌ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షుడు శ్యాంయాదవ్, అంజిరెడ్డి, ఎంఎస్‌ఎన్ ల్యాబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆత్మగౌరవ సభకు తరలిన ముదిరాజులు



కొమురవెల్లి: సభకు వెళ్తున్న ముదిరాజులు

కొముురవెల్లి(సిద్దిపేట)/బెజ్జంకి(సిద్దిపేట)/మద్దూరు(హుస్నాబాద్): ముదిరాజుల ఆత్మగౌరవ సభకు ఆదివారం మత్స్యకార్మిక సంఘం రాష్ట్ర నాయకుడు తేలు ఇస్తారి ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా భారీగా ముదిరాజు కులస్తులు హైదరాబాద్ తరలివెళ్లారు. వారిలో ముదిరాజు సంఘం మండల అధ్యక్షుడు గొల్లపల్లి కిష్టయ్య, మండల ఉపాధ్యక్షులు శ్రీనివాస్, సార్ల కిష్టయ్య, మల్లయ్య, బాలయ్య, రమేష్ తదితరులు ఉన్నారు. బెజ్జంకి మండల ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో సంఘ నాయకులు, యువజన సభ్యులు భారీగా తరలివెళ్లారు. వారిలో మండల సంఘం అధ్యక్షుడు పోచయ్య, యూత్ జిల్లా ప్రధాన కార్యదర్శి రావుల రాజు తదితరులు ఉన్నారు. మద్దూరు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ముదిరాజ్‌లు భారీ సంఖ్యలో హైదరాబాద్ తరలివెళ్లారు. వారిలో కనుక చంద్రం, యామా శ్రీకాంత్, బాలకృష్ణ, మహేందర్, కనకరాజు, ఉపేందర్ తదితరులు ఉన్నారు.

దేవాలయ నిర్మాణానికి చేయూత



ఎమ్మెల్యే సతీష్‌కుమార్‌ను సన్మానిస్తున్న యాదవ కులస్తులు

అక్కన్నపేట(హుస్నాబాద్): మండల కేంద్రంలో నిర్మించనున్న యాదవుల కుల సంఘ ఆరాధ్య దైవమైన గంగాదేవి చౌడాలమ్మ తల్లి గుడి నిర్మాణానికి ప్రభుత్వం స్థలం కేటాయింపుతో పాటు తనవంతుగా దాదాపు 400 సిమెంట్ బస్తాలను అందించిన ఎమ్మెల్యే సతీష్‌కుమార్‌ను హన్మకొండలో కలిసి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా యాదవ కులస్తులందరూ ఎమ్మెల్యేను సన్మానించారు. కార్యక్రమంలో రైతు సమన్వయ కమిటీ కోఆర్డినేటర్ కందుల రాంరెడ్డి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు పెసరు సాంబరాజు, మాజీ జెడ్పీటీసీ సభ్యులు మాలోతు భీలునాయక్, గొల్లకుంట సర్పంచ్ కాశబోయిన యాదగిరి, నాయకులు సమ్మయ్య, సదయ్య తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ



హుస్నాబాద్: ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కార్యవర్గ సమావేశం ఆదివారం నిర్వహించారు. సమావేశంలో సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం గౌరవ అధ్యక్షుడిగా బత్తిని సాయిలు, అధ్యక్షుడుగా ముప్పిడి రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎండీ. అఫ్జల్, తదితరులను ఎన్నుకున్నారు.

సొంతింటి కల నెరవేర్చిన ప్రభుత్వం



లబ్ధిదారులకు ప్రొసీడింగ్‌లను అందజేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ రజిత

హుస్నాబాద్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న గృహలక్ష్మి ప్రొసీడింగ్ కాపీలను ఆదివారం మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత లబ్ధిదారులకు అందజేశారు. మండల పరిషత్ సమావేశం మందిరంలో పట్టణ పరిధిలో 370 మంది లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీలను అందజేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ సొంతింటి నిర్మాణం కోసం ప్రభుత్వం రూ. 3 లక్షలు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇప్పటికే పట్టణంలో అర్హులైన 265 మంది లబ్ధిదారులకు డబుల్ బెడ్రూం ఇళ్లను కేటాయించి పట్టాలు సైతం అందజేసినట్లు తెలిపారు. సీఎం కేసీఆర్ పాలన స్వర్ణయుగం అని కొనియాడారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్‌పర్సన్ అయిలేని అనిత, కమిషనర్ రాజశేఖర్, కౌన్సిలర్లు, మాజీ ఎంపీపీ ఆకుల వెంకట్, కో ఆప్షన్ సభ్యులు శంకర్‌రెడ్డి, అయూబ్, లలిత, బొల్లం శ్రీలత, తదితరులు పాల్గొన్నారు.

'కార్మికుల సంక్షేమాన్ని మరిచిన ప్రభుత్వాలు'

మద్దూరు(హుస్నాబాద్): కార్మికుల సంక్షేమాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విస్మరిస్తున్నాయని సీపీఎం మండల కార్యదర్శి ఆలేటి యాదగిరి అన్నారు. ఆదివారం మండలంలోని మర్మాములలో సీఐటీయూ నాయకులు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను ప్రభుత్వాలు రద్దు చేస్తున్నాయని అన్నారు. హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి వారికి ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాజయ్య, బూసరాజు, భిక్షపతి, భూపాల్‌రెడ్డి, కమాలకర్‌రెడ్డి పాల్గొన్నారు.

మార్షల్ ఆర్ట్స్‌తో అనేక లాభాలు



పోటీలను తిలకిస్తున్న అసోసియేషన్ ప్రతినిధులు

నర్సాపూర్: మార్షల్ ఆర్ట్స్‌తో ఆరోగ్యంగా ఉండడంతో పాటు స్వీయ రక్షణ అవకాశం ఉంటుందని వుషు మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ రమేశ్ చెప్పారు. ఆదివారం జెడ్పీ ఉన్నత బాలుర పాఠశాలలో జిల్లా స్థాయి వుషు మార్షల్ ఆర్ట్స్ పోటీలు నిర్వహించి, క్రీడాకారులను ఎంపిక చేశారు. జిల్లా స్థాయిలో ఎంపికై న క్రీడాకారులు వచ్చే నెలలో మహబూబాబాద్‌లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలో పాల్గొంటారని కోచ్ పూర్ణచందర్ తెలిపారు. కాగా అండర్ 17 విభాగంలో పది మంది బాలికలు, బాలురను, అండర్ 19 విభాగంలో పది మంది బాలికలను, పది మంది బాలురను ఎంపిక చేశామని చెప్పారు.

సంక్షిప్త వార్తలు

◆ దివ్యాంగులకు ద్విచక్రవాహనాలు

దౌల్తాబాద్(దుబ్బాక): మండల పరిధిలోని సూరంపల్లికి చెందిన దివ్యాంగులు సింగోజి యాదగిరి, బుచ్చిరాజులకు మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి తన సొంత డబ్బులతో కొనుగోలు చేసిన ద్విచక్రవాహనాలను ఆదివారం సర్పంచ్ నర్సింహులు, నాయకుడు రవీందర్ అందజేశారు.

◆ ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి

గజ్వేల్‌రూరల్: ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకొని ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలని మాల మహానాడు జాతీయ నాయకుడు తుమ్మ శ్రీనివాస్ పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు చిప్పల యాదగిరి, నీరుడి స్వామి, దేవేందర్, నర్సింలు, శ్రీనివాస్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

◆ గ్రామాల అభివృద్ధే ధ్యేయం

మద్దూరు(హుస్నాబాద్): పట్టణాలకు దీటుగా గ్రామాలను ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందని సర్పంచ్ సుందరగిరి స్రవంతి పర్షరాములుగౌడ్ అన్నారు. ఆదివారం మండలంలోని మర్మాములలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యులు జిలాని, ఉపసర్పంచ్ కర్ణాకర్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

◆ అనుమతి లేని కమిటీలు చెల్లవు

చేర్యాల(సిద్దిపేట): పట్టణ గౌడ సహకార సంఘం అనుమతి లేకుండా ఏర్పాటు చేసిన సంఘాలు చెల్లవని సంఘం ప్రతినిధులు పేర్కొన్నారు. రేణుక ఎల్లమ్మ గుడి ఆవరణలో ఆదివారం జరిగిన సమావేశంలో తీర్మానం చేసినట్లు చెప్పారు. ఇటీవల కొందరు ఏర్పాటు చేసుకున్న యువజన సంఘ నూతన కమిటీ ఎన్నిక చెల్లదని, సంఘం ఆధ్వర్యంలో మెజార్టీ సభ్యుల ఆమోదం మేరకు ఏర్పాటయ్యే కమిటీలే చెల్లుబాటవుతాయని వెల్లడించారు.

◆ కలుషిత నీటిని అరికట్టాలి

హుస్నాబాద్‌రూరల్: మండలంలోని కిషన్‌నగర్‌లో తాగునీరు పైపులైన్ లీకేజీతో భగీరథ నీరు కలిషితమవుతుందని ఆదివారం కాలనీవాసులు ఆరోపించారు. మరమ్మతులు చేయించాలని పంచాయతీ కార్యదర్శికి చెప్పినా పట్టించుకోవడం లేదని వాపోయారు.

◆ నిధుల మంజూరు పట్ల హర్షం

మిరుదొడ్డి(దుబ్బాక): అక్బర్‌పేట-భూంపల్లి మండల పరిధిలోని ఖాజీపూర్‌లో ముదిరాజ్ సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయడంపై హర్షం వ్యక్తం చేస్తున్నట్లు సర్పంచ్ మమత తెలిపారు. ఆదివారం ఆమె మాట్లాడుతూ.. ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి రూ. 5 లక్షల ప్రొసీడింగ్ కాపీలను అందించినట్టు తెలిపారు. అనంతరం ముదిరాజ్ సంఘం నాయకులతో కలిసి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి భూమి పూజ చేశారు.

◆ ఘనంగా మేరా మట్టి- మేరా దేశ్

తొగుట(దుబ్బాక): మండలంలోని కోటి లింగాల దేవాలయంలో మేరా మట్టి- మేరా దేశ్ కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూపతిరెడ్డి గారి విభీషన్‌రెడ్డి ఆధ్వర్యంలో కలశాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎల్లారెడ్డిపేట, గుడికందుల గ్రామాల ఉప సర్పంచ్‌లు ప్రవీణ్ రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, పరమేష్, నర్సింహారెడ్డి, కళ్యాన్ దాస్, ఆంజనేయులు, గోపాల్ పాల్గొన్నారు.

◆ బాధిత కుటుంబాలకు చేయూత

గజ్వేల్‌రూరల్: అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేద కుటుంబానికి చెలిమి ఫౌండేషన్ సభ్యులు చేయూతనందించారు. మున్సిపాలిటీ పరిధిలోని 18వ వార్డులో అద్దె ఇంట్లో రవి, విజయ దంపతులు నివాసముంటున్నారు. విజయ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న చెలిమి ఫౌండేషన్ సభ్యులు తమ 56వ సేవా కార్యక్రమంలో భాగంగా ఆదివారం రూ. 3500 విలువచేసే నిత్యావసర సరుకులతో పాటు రూ. 11,500 నగదు ఆర్థిక సాయం అందించారు. అదే విధంగా వారి స్నేహితులు రూ. 20500 నగదును అందించి చేయూతనిచ్చారు.

◆ జర్నలిస్టులకు దళితబంధు ఇవ్వాలి

దుబ్బాకటౌన్: అర్హులైన దళిత జర్నలిస్టులకు దళిత బంధు ఇవ్వాలని దుబ్బాక నియోజకవర్గ దళిత జర్నలిస్టులు బాల్‌నర్సయ్య, ఇస్తారిగల్ల ఎల్లం, పుట్ట రాజు, మహేష్, రవి, రాజు ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం దుబ్బాకలో వారు మాట్లాడారు.

◆ నిధుల మంజూరుకు కృషి చేయండి

కొండపాక(గజ్వేల్): కుకునూరుపల్లి మండల కేంద్రంలో ఆర్‌ఎంపీ, పీఎంపీల భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ మండల ఆర్‌ఎంపీ, పీఎంపీల గౌరవ అధ్యక్షుడు సుదర్శన్, గజ్వేల్ డివిజన్ ఆత్మకమిటీ డైరెక్టర్ కనకయ్య ఆదివారం హైదరాబాద్‌లో మంత్రి హరీశ్‌రావును కలిసి వినతిపత్రం అందించారు. సానుకూలంగా స్పందించిన మంత్రి రూ. 10 లక్షలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో దేవి రవిందర్, సర్పంచ్ కిరణ్‌కుమార్‌చారి పాల్గొన్నారు.